# ప్రాంగణం ఇలా..ఆటాడేదెలా?

**నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు**
- కనిపించని క్రీడా కిట్లు
- పట్టించుకోని అధికారులు

**మంగపేట :** గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడాకారులను ప్రోత్సహించి వారికి ఆటల్లో నైపుణ్యం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం లక్షల నిధులు ఖర్చు చేసింది. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో సంబంధిత అధికారులు పనులు అసంపూర్తిగా వదిలేసి నేమ్ బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ఏళ్లు గడుస్తున్నా వాటిని వినియోగంలోని తీసుకురావడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు పేరుకే అన్న చందంగా గ్రామాల మధ్య ఇరుకైన ప్రాంతాలు, పాఠశాలల ఆవరణలు, మరి కొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల దూరంలో నామ మాత్రంగా ఏర్పాటు చేశారు. 90 శాతం ప్రాంగణాలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి. దీంతో క్రీడలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారాయి. దీంతో పలు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహణకు వినియోగిస్తున్నారు. మండల వ్యాప్తంగా 25 క్రీడా ప్రాంగణాలకు క్రీడా కిట్లను అందజేశారు. అత్యధికాంగా పాఠశాలల ఆవరణలో ప్రాంగణాల పేరుతో బోర్డులను మాత్రమే ఏర్పాటు చేయడం విశేషం. మండలంలో అసంపూర్తిగా ఏర్పాటు చేసిన



మండల కేంద్రంలోని పాఠశాల ఎదుట ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం బోర్డు

మైదానాల్లో ఒక్కటి కూడా క్రీడాకారులకు ఉపయోగపడక పోవడం మరో విశేషం. అయితే ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా కిట్లు సైతం నిరుపయోగంగా మారాయి.

**కనిపించని క్రీడా పరికరాలు**

ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి అందించిన క్రీడా పరికరాలు కనిపించని పరిస్థితి. క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, డంబెల్స్, స్కిప్పింగ్ తాళ్లు, టీషర్టులు ఉన్నాయి. వీటి వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి వాటిని ఎవరికి అందజేశారు. ఎవరివద్ద ఉన్నాయనే పూర్తి వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు అందజేసిన క్రీడా పరికరాలు ఎక్కడ ఉన్నాయనే విషయం ఆయా పంచాయతీల కార్యదర్శులకే తెలియక పోవడం గమనార్హం. ఈ విషయంపై సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, స్థానికులు కోరుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం..**



మండలంలోని క్రీడా ప్రాంగణాల నిర్మాణం, కిట్ల పంపిణీ తనకంటే ముందుగా ఉన్న ఎంపీడీఓగా విధులు నిర్వహించిన సమయంలో జరిగింది. వాటి పూర్తి సమాచారం తెలుసుకొని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం.

– భద్రు, ఎంపీడీఓ, మంగపేట

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించండి

- పెనుగోలు గిరిజనులకు భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ భరోసా

**వాజేడు :** ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు వచ్చే అధికారులకు సహకరిస్తే తప్పనిసరిగా ఇళ్లు వస్తాయని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పెనుగోలు (గుట్టలపై ఉన్న) గిరిజనులకు భరోసా కల్పించారు. బుధవారం వాజేడు మండలానికి వచ్చిన ఎమ్మెల్యేను మండలంలోని కొంగాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పెనుగోలు గ్రామస్తులు గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద కలిసి మాట్లాడారు. తమకు ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ వారితో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరిస్తూ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని అందుకు తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 15 కుటుంబాల వారికి ఇళ్ల మంజూరు జరుగుతుందని చెప్పారు. అనంతరం లింగంపేటకు చెందిన చింత సమ్మయ్య దశదిన కర్మ కార్యానికి ఎమ్మెల్యే వెంకట్రావు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లారు. సమ్మయ్య చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని సమ్మయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, సొసైటీ అధ్యక్షుడు అంజయ్య, జగన్నాథ రాజు, ఆదినారాయణ, శివ, వెంకన్న, రాంబాబు తదితరులు ఉన్నారు.


వాజేడు: పెనుగోలు గిరిజనులతో మాట్లాడుతున్న వెంకట్రావ్

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వాజేడు :** మండల కేంద్రంలోని పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ బుధవారం పంపిణీ చేశారు. వాజేడుకు చెందిన తల్లాడి ప్రణవి రూ.18,500, బొల్లె ప్రశాంత్ రూ.60,000, ఏడ్జర్లపల్లికి చెందిన ఓలేటి పరంజ్యోతి రూ.60,000, చింతూరుకు చెందిన కన్నెబోయిన లాలయ్య రూ.32,500 విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సీనియర్ నాయకుడు విశ్వనాథ ప్రసాద్ రాజు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, దాట్ల వీర వెంకట సీతారామ రాజు, మాజీ జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఖాజావలి, జగన్నాథరాజు, బొడ్డు రామ చందర్ తదితరులు ఉన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్

## షాపుల్లో పోలీసుల తనిఖీ


కిరాణా షాపుల్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

**మంగపేట :** మండలంలోని కమలాపురంలో రెండో ఎస్సై సురేష్, ప్రొబేషనరీ ఎస్సై మహేష్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కిరాణం, జనరల్ స్టోర్స్, పాన్‌షాపుల్లో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలపై డ్రగ్స్, గంజాయి స్పెషలిస్ట్ డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేపట్టారు. ఎవరూ కూడా డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించొద్దని ఆయా షాపుల యజమానులకు సూచించారు. నిషేధిత డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శి బదిలీ

**మంగపేట :** మండలంలోని కమలాపురం మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జంపాల అరుణ్‌కుమార్ వాజేడు మండలంలోని పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ చేస్తు జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కిశోర్‌కుమార్‌ను కమలాపురం పంచాయతీ కార్యదర్శిగా నియమిస్తు ఆదేశాలు జారీ అయ్యాయి.

## పేదల హక్కులకు సీపీఎం పోరాటం

- పార్టీ జిల్లా కార్యదర్శి సాంబశివ

**గోవిందరావుపేట :** పేదల హక్కుల కోసం సీపీఎం పోరాటం చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ మేరకు పెట్టుబడిదారులు, భూస్వాముల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల చెర నుంచి ప్రజలు విముక్తి పొందాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. ఈ మేరకు సాంబశివ ఆధ్వర్యంలో సీపీఎం చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై బుస్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలెపాక మహేందర్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు సీపీఎంలో చేరారు. పార్టీలో చేరిన వారికి సాంబశివ ఎర్ర కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుస్సాపూర్ గ్రామంలో సీపీఎం ఇంటి స్థలాలు, పోడు భూముల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. బుస్సాపూర్‌లో ఉన్న బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు బూర్జువా, భూస్వాములకు తొత్తులుగా మారి ప్రజలను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో పాదిళ్ల చిట్టిబాబు, సోమా మల్లారెడ్డి, తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, అంబాల మురళి తదితరులు పాల్గొన్నారు.


సీపీఎంలో చేరిన వారితో సాంబశివ

## ఆదివాసీ హక్కులు, చట్టాలపై అవగాహన

**వెంకటాపురం(కె) :** మండల పరిధిలోని కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆవరణలో బుధవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ చట్టాలు, హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచందర్ మాట్లాడుతూ.. యువత ఆదివాసీ చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాలక ప్రభుత్వాలు ఆదివాసీలకు చేసే మోసాన్ని తెలుసుకోని చైతన్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం మునేశ్వరావు, తాటి లక్ష్మణ్, చింత సోమరాజు, తాటి నర్సింహారావు, గణేష్, సందీప్, ఉషారాణి, స్వరూప, లక్ష్మి, రాధ, మల్లయ్య తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామచందర్

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

**కాటారం :** ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ముక్తకంఠంతో నినాదించారు. మాదిగ కళాకారుల దండోరా రథయాత్ర లక్ష డప్పులు..వెయ్యి గొంతుకలు కార్యక్రమం బుధవారం రెండో రోజు కాటారం నుంచి అంబేద్రర్ విగ్రహం వరకు ఆటపాటలతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి మాదిగ పాల్గొని మాట్లాడారు. దేశంలో వెనకబడిన వర్గాలకు న్యాయం జరగాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రిజర్వేషన్ కల్పిస్తే..కొంతమంది సంపన్న వర్గాల వారు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. 59 కులాలకు సమన్యాయం జరగాలని మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. 2024, ఆగస్టు 1వతేదీన సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణ సమన్యాయమని రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకునే వీలును కల్పించదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన మరుక్షణమే రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేస్తానని చెప్పి, మాటతప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిషన్ పేరుతో కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని చెప్పారు. చావు డప్పు కొట్టకముందే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి యాత్రకు సంఘీభావం తెలుపుతూ..వర్గీకరణ న్యాయ బద్ధమని మాదిగలకు బీజేపీ ప్రభుత్వం వర్గీకరణకు మద్దతుగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గాజుల భిక్షపతి, బొల్లి బాపు, బెల్లంపల్లి సురేష్, చిట్యాల సమ్మయ్య, పుట్టపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం


సాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**ములుగు రూరల్ :** కొత్తూరు బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పోరిక గోవింద్‌నాయక్ పరామర్శించారు. బుధవారం రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని చెప్పారు. మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, వేల్పూరి సత్యనారాయణరావు, మాషిపెద్ది సత్యనారాయణరావు, స్వామిరావు, వెంకటస్వామి, లింగంపల్లి సంపత్‌రావు, చెన్న విజయ్, రవిందర్‌నాయక్, తదితరులు ఉన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు


గోవిందరావుపేట: అవగాహన కల్పిస్తున్న ఎస్సై కమలాకర్


ఏటూరునాగారం: రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**గోవిందరావుపేట :** రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని దుంపెల్లిగూడెం క్రాస్ వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం గ్రామస్తులకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపరాదని, బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడరాదని అన్నారు. మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**ఆటోల్లో పరిమితికి మించి తరలించొద్దు: ఎస్సై తాజొద్దీన్**

**ఏటూరునాగారం :** ఆటో డ్రైవర్లు ప్రయాణికులను పరిమితికి మించి తీసుకుపోవద్దని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్, ఐటీడీఏ, తదితర కూడళ్లలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీశ్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఐ అనుముల శ్రీనివాస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించి అధికారులకు సహకరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్లు చేసి తమ వ్యక్తిగత బ్యాంకు ఏటీఎం సంబంధిత వివరాలు అడిగితే సమాచారం చెప్పొద్దన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సైలు సాయికృష్ణ, మధుకర్, పోలీసులు పాల్గొన్నారు.


ఏటూరునాగారం: సైబర్ నేరాలపై..

## ‘బేషరతుగా క్షమాపణ చెప్పాలి’

**ఎస్‌ఎస్‌తాడ్వాయి :** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు రమేష్ బిదురి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ డిమాండ్ చేశారు. ప్రియాంకా గాంధీపై చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహిళపై బీజేపీ నాయకులు అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, వెంటనే రమేష్ బిదురి యావత్ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రియాంకా గాంధీపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండించిన మంత్రి సీతక్క ఫ్లెక్సీలను చింపిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర చైర్మన్ అరెం లచ్చుపటేల్, సహకార సంఘం అధ్యక్షుడు పులి సంపత్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజాఫర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, నాయకులు ఇర్సవడ్ల నారాయణ, జగదీశ్, చంద్రయ్య, కల్లి రమేష్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బొల్లు దేవేందర్

## డేంజర్ జోన్‌లోని ఇళ్లు సేకరించాలి


- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**మల్హర్ :** మండలంలోని పెద్దతాడిచర్ల డేంజర్ జోన్ పరిధిలోని ఇళ్లు, మిగులు భూముల సేకరణ, ఆర్ అండ్‌ఆర్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, జెన్‌కో సీఎండీ సందీప్ కుమార్ సుల్తానియాకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. జెన్‌కో ద్వారా తాడిచర్ల-1 కోల్ బ్లాక్ ఓపెన్ కాస్టుకు సంబంధించి డేంజర్ జోన్ పరిధిలోని ఇళ్లు ఓసీపీ బ్లాస్టింగ్‌లతో వెలువడే దుమ్ము,ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్యలు తాడిచర్ల డేంజర్ జోన్ భూ సేకరణ సమస్యలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, రాగం సతీష్ ఉన్నారు.


సీఎండీకి వినతి పత్రం ఇస్తున్న పుట్ట మధు

## తాటిచెట్లు నరికిన వారిపై చర్య తీసుకోవాలి

**టేకుమట్ల :** కల్లుగీత కార్మికుల జీవనాధారమైన తాటిచెట్లను నరికిన వారిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం భిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుందనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇదే గ్రామానికి చెందిన సుంకరపెల్లి శ్రీనివాస్‌రావు, పూర్ణచందర్‌లు అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లోని తాటిచెట్లను నరికి తొలగించారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా తాటిచెట్లను నరికిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తిరుపతి, కొమురయ్య, ముంజాల తిరుపతి, పొన్నం సాంబయ్య, దొమ్మట రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## క్లుప్తంగా

### చర్య తీసుకోవాలి

**వెంకటాపురం(కె) :** ప్రభుత్వ భూమిని అక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎస్సై తిరుపతిరావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని మసీదు వీధిలో నివాసం ఉంటున్న సురేష్ అనే వ్యక్తి సర్వే నంబర్ 16,17లో ఎకరం 20 గుంటల ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన అక్రమించి మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### సన్మానం



**వాజేడు :** మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాహుల్ చంద్రవర్మ ఏటూరునాగారం తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. బుధవారం ఆయనను రిలీవ్ చేశారు. కాగా రాహుల్ చంద్రవర్మ స్థానంలో జిల్లాలోని వెంకటాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా పని చేస్తున్న సత్యనారాయణ విధుల్లో చేరాల్సి ఉంది. బదిలీపై వెళ్లిన డీటీని బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ కుమార స్వామి, కార్యాలయ సిబ్బంది, తదితరులు శాలువాతో సన్మానించారు.

### క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**వాజేడు :** ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బుధవారం ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, చిచ్చెడి గోవర్ధన్, నాగేశ్వర్ రావు, రవిచందర్, రామారావు, రమణయ్య, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### బియ్యం అందజేత

**ములుగు రూరల్ :** మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి రైస్ మిల్లు యజమాని సమ్మిరెడ్డి క్వింటా బియ్యం అందజేశారు. బుధవారం బాధిత కుటుంబానికి సూపర్‌వైజర్ మహేష్ ద్వారా వాటిని పంపించారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**చిట్యాల :** ఎస్సీ, ఎస్టీ బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఫిబ్రవరి 1లోపు ఆన్‌లైన్‌లో కులం, ఆదాయం, పుట్టిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు , పాస్‌పోటోతో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఐదో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు సంబంధించి ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

### నేడు ఉపాధిహామీ ప్రజావేదిక

**మల్హర్ :** మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నేడు(గురువారం) ఉపాధిహామీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, ఏపీఓ హరీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో 2023, మార్చి నుంచి 2024, మార్చి 31 వరకు చేపట్టిన పనులపై సోషల్ అడిట్‌పై నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదయం 10గంటలకు నిర్వహించే సభకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.

### మొబైల్ అప్పగింత

**మొగుళ్లపల్లి :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు గుర్తించి బాధితురాలికి అప్పగించారు. మండల కేంద్రానికి చెందిన వంతడుపు ల అనుష్క సెల్‌ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. స్పందించిన పో లీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఎస్సై అశోక్ బుధవారం బాధితురాలికి అప్పగించినట్లు వివరించారు.

### దిష్టిబొమ్మ దహనం

**భూపాలపల్లి అర్బన్ :** బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడి చేసినట్లు గాలిఫ్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, మణికంఠ, జగ్గయ్య, రాజు, నవీన్‌రావు, వేణులు పాల్గొన్నారు.

### రైతులకు విద్యుత్ కనెక్షన్ల మంజూరు

**భూపాలపల్లి అర్బన్ :** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ యుద్ధ ప్రతిపాదికన ఇస్తున్నట్లు ఎస్‌ఈ మల్హూర్‌నాయక్ ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ఏడాది కాలంలో 2,328 సర్వీసులను మంజూరు చేసినట్లు తెలిపారు.